APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




అర్థాకలితో సింగరేణి గని కార్మికులు..

2 లో..



మరో బాంబ్ పేల్చిన ట్రంప్ అంకుల్!

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 29 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 294 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్

# అది ఎన్‌డిఎ నివేదిక

- మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్
- కెసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ ఉపనేత కెటిఆర్ ఆరోపణలు



హైదరాబాద్- నీలగిరివార్త :
మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమనితేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్ర స్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు- లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గం టల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాది న్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500

మిగతా 2వ పేజీలో..



# రైతులకు కేంద్రం శుభవార్త

- వరి తదితర పంటలకు మద్దతు ధరల పెంపు
- వరిపై 69 రూపాయలు పెంచుతూ నిర్ణయం

న్యూఢిల్లీ- నీలగిరివార్త :
కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులకు శుభవార్త చెప్పింది. వరి మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు వరి మద్దతు ధరను 69 రూపాయలకు పెంచింది. తాజా పెంపుతో క్వింటా వరి మద్దతు ధర 2,369 రూపాయలకు చేరింది. కేంద్రం మద్దతు ధర కోసం 2.70 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. అంతేకాదు.. రైతులకు వడ్డీ రాయితీ కింద 15,642 కోట్ల రూపాయలు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయా లను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంట లకు ఎంఎస్పీ భారీగా పెంచినట్లు ఆయన తెలి పారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్పీ పెంపును కేంద్ర క్యాబి నెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు



మిగతా 2వ పేజీలో..



# సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో వెట్టి

- శానిటేషన్ సిబ్బందిని తొలగింపు
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు

హైదరాబాద్- నీలగిరివార్త :
కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సంక్షేమం కొరవడిందని, పిల్లలే టాయ్‌టెల్‌ఉ శుభ్రం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్న పరిస్థితిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

## కేసీఆర్‌తో హరీశ్ రావు భేటీ!

- నోటీసుల అంశంపై విస్తృత చర్చ
- చట్టపరమైన అంశాలపై దృష్టి



ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :
ఎర్రవల్లి ఫాంహౌస్‌లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో మాజీ మంత్రి హరీశ్ రావు భేటీ అయ్యారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ జారీ చేసిన నోటీసులపై ఇద్దరూ విస్తృతంగా చర్చించినట్లు సమాచారం.కమీషన్ నోటీసుల నేపథ్యంలో వచ్చే నెల 5న కేసీఆర్, 9న హరీశ్‌రావు విచారణకు హాజరుకానున్నారు.ఈ విచారణల్లో కమీషన్ అడిగే ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలు ఇవ్వాలి,ఎటువంటి స్టాండ్ తీసుకోవాలనే దానిపై ఈ ఇద్దరు నేతలు సమాలోచన జరిపినట్లు తెలిసింది. ఇప్పటికే న్యాయనిపుణుల్ని సంప్రదించిన కేసీఆర్, హరీశ్ రావు చట్ట పరమైన అంశాలపై దృష్టి సారించినట్లు సమాచారం.అలాగే, గతంలో కమీషన్ ముందు హాజరైన అధికారులు, ఇంజినీర్ల నుంచి వివరాలను సేకరించినట్లు కూడా బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు

మిగతా 2వ పేజీలో..

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్



హైదరాబాద్ - నీలగిరివార్త :
గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండ పడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు

మిగతా 2వ పేజీలో..

## జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

- లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి
- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం



హైదరాబాద్- నీలగిరివార్త :
రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా 2వ పేజీలో..

## ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

### కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే




హైదరాబాద్- నీలగిరివార్త :
నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజు రోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుం టున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన

మిగతా 2వ పేజీలో..

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

- పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం
- మందకృష్ణ మాదిగ వెల్లడి



హైదరాబాద్- నీలగిరివార్త :
వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా ఇది ఉద్యమకారులం దరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు.1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయిందన్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగామందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం

మిగతా 2వ పేజీలో..

## గోదావరి వృధా జలాలు వాడుకుంటే తప్పేంటి

- చివరి రాష్ట్రం కవడంతోనే వాడుకోవాలని నిర్ణయం
- బకచర్లపై బిఆర్ఎస్ అనవసర రాద్ధాంతం
- నదుల అనుసంధానంతో తెలంగాణకు కూడా మేలు
- కడప మహానాడు వేదికపై చంద్రబాబు వ్యాఖ్యలు



కడప :
వృధాగా సముద్రంలో కలిసిపోతున్న గోదావరి జలాలను వాడుకుంటే వచ్చే నష్టమేంటని సిఎం చంద్రబాబు అన్నారు. వృధా జలాలను వినియోగంలోకి తేవాలన్న లక్ష్యం మేరకు బనకచర్ల ప్రతిపాదనలు చేశామని, అయితే దీనిపై బిఆర్ఎస్ పార్టీ రాద్ధాంతం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇంతవరకు

మిగతా 2వ పేజీలో..

### టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక



**కడప :** తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..



### రాజ్యసభకు కమలహాసన్ ఖరారు

నాలుగు సీట్లలో ఒకటి ఇచ్చేందుకు డిఎంకె ఓకే

**చెన్నై :** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎమ్) పార్టీ అధినేత , ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం

మిగతా 2వ పేజీలో..

## సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

### హర్యానాలో రాత్రికి బ్లాక్ అవుట్



న్యూఢిల్లీ :
సరిహద్దు రాష్ట్రాల్లో మరోమారు గురువారం మాక్ డ్రిల్స్ నిర్వహించ బోతున్నారు. పాక్‌తో యుద్ధం ఆగినా రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు.హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ' ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించ నున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు

మిగతా 2వ పేజీలో..

## నందీశ్వరుని విగ్రహం ఆవిష్కరణ..

**కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు**

**గ్రామస్తుల సహకారంతో విగ్రహం ఆవిష్కరణ**





రామారెడ్డి మండలం గల గొల్లపల్లి గ్రామంలో ఎక్స్ రోడ్ వద్ద నందేశ్వరుని పెట్టడం జరిగింది ఈరోజు ప్రతిష్టాపన చేయడం జరిగింది గొల్లపల్లి వీడియోస్ కమిటీ ఆధ్వర్యంలో శివాలయం టెంపుల్ కు రాసి తర్వాత ఎక్కియడం జరిగింది విడిసి ఆధ్వర్యంలో దాతలు భారత్ కిషన్ లావణ్య సుమత శ్రీకాంత్ నంది దాత శివాలయం తర్వాత దాత గొల్లపల్లి రెడ్డి లావణ్య మల్లేష్ దాత వి డి సి అధ్యక్షులు అటికెల పెద్ద మల్లేష్ వైస్ ప్రెసిడెంట్ కేడి సుమన్ క్యాషియర్ మరి ప్రభాకర్ కోఆప్షన్ మహేష్ వి టి సి సభ్యులు జై రాజేశ్వరూ చాలా రాజయ్య %జ% లింగం రెడ్డి బీరయ్య %=% శ్రావణ్ %ూ% ప్రశాంత్ గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు చాలా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఓం నమః శివాయ నమః

## జమ్మూ కాశ్మీరులో పనిచేస్తున్న ఎల్లారెడ్డి మండల యువ ఆర్మీ జవాన్‌కు ఘనంగా సన్మానం

**వైశ్య సంఘం రాష్ట్ర యువ నాయకులు.**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకిందితండా చెందిన యువకుడు రంజిత్ నాయక్ జమ్ము కాశ్మీర్లోని పుంచ్, రాజోరి ప్రాంతంలో పలుకీలక ఆపరేషన్లలో పాల్గొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంలో ఘనంగా సన్మానం చేసిన అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పి ఆర్ వో కొండ శైలేందర్ యువ ఆర్మీ జీవన్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ శైలేందర్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి ఒకరు జై జవాన్ ,జై కిసాన్. జవాను బయట నుంచి దేశాన్ని రక్షిస్తాడని, రైతు దేశంలోపల దేశాన్ని సుభిక్షంగా ఉంచడానికి నిరంతరం కృషి చేస్తారని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇలాంటి యువ ఆర్మీ జవాన్ సన్మానించడం ద్వారా కొత్తగా ఆర్మీలో చేరావన్న వాళ్లకు ప్రేరణ కలుగుతుందని శైలేందర్ తెలియజేయడం జరిగింది.

## దొడ్డి వెంకటమ్మ మృతి బాధాకరం

**బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లకవరపు మల్లయ్య సోదరి దొడ్డి వెంకటమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పట్టణములో జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు.ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ పిఏ పల్లి మండల అధ్యక్షుడు ఎల్లుగురి వల్లపురెడ్డి,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు,బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు మకాం చంద్రమౌళి,యువజన విభాగము పట్టణ అధ్యక్షులు పొట్ట మధు, కార్యదర్శి జమీర్ బాబా,బాలు, సంజీవ ,నరేష్, అల్వాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వివిధ కార్యక్రమాలను నిర్వహించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే, సూర్యాపేట జిల్లా,,



కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులతో , కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలుతో ముఖాముఖి గా మా ట్లాడుతూ పలు సమస్యలు పై అక్కడికక్కడే పరిష్కరించారు.పలు సమస్యలపై ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి లేఖలు రాశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు , పలు సంక్షేమ పథకాలు మంజూరు, నియోజకవర్గం అభివృద్ధి పనులు అమలుపై ఎం.పీ.డీ.ఓ లు, మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ ఈ ఈ,డీ ఈ ,ఏ ఈ లు తదితర అధికారులు కలిసి కాంట్రాక్టర్ లతో సమీక్షలు నిర్వహించారు..

## పాలిస్టర్ వస్త్రానికి కూలీ పెంచే విధంగా యజమానులపై చర్యలు తీసుకోవాలి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా లేబర్ అధికారికి వినతిపత్రం అందజేత

సిరిసిల్లలో పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు వార్పిన్ వైపని కార్మికులకు అదేవిధంగా టెక్స్ టైల్ పార్క్ కార్మికులకు సంబంధించి యజమానులు కూలి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా లేబర్ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది

సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , వార్పిన్ , వైపని కార్మికులకు టెక్స్టైల్ పార్కు కార్మికులకు కూలి ఒప్పందం ముగిసి సంవత్సరం దాటిందని యజమానులు కూలీ పెంచకపోవడంతో కార్మికులకు సరైన వేతనాలు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల కూలి పెంచాలని పలు దఫాలుగా యజమానులకు విన్నవించినా కూడా కూలీ పెంపు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వకుండా నష్టం చేసే విధంగా వ్యవహ



రిస్తున్నారని మండిపడ్డారు. పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి కార్మికులకు సంబంధించి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి కూలీ అగ్రిమెంట్ జరుగుతుందని 2022 సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన కూలీ ఒప్పందం 2024 ఏప్రిల్ నెలతో ముగిసిందని కూలీ ఒప్పందం ముగిసి ఇప్పటికీ సంవత్సరం దాటినా కూడా యజమానులు కూలీ పెంచడం లేదని కావున ఇప్పటికైనా లేబర్ అధికారులు యజమానులతో వెంటనే కూలి చర్చలు జరిపించి కూలి పెంచాలని లేకుంటే రానున్న రోజుల్లో అవసరమైతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి సిఐటియు నాయకులు కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ



**- బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు.**

**- మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం**


**- జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 107 మొబైల్ ఫోన్లను ( సుమారు 15 లక్షల విలువ గల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు.

ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఇప్పటివరకు 3150 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగింది అని అన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి



అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ వివరాలు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉన్నది.

జిల్లా పోలీసు కార్యాలయము లో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్.ఎస్.ఐ, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత (7) రోజులలో ఈ టీం అధికారులు 107 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది అన్నారు.

ఈ సందర్భంగా 107 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ గారు అభినందించడం జరిగింది.

ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ ఎస్ ఐ. బాలరాజ్ ని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.


## 2,49,372 మెట్రిక్ టన్నుల సేకరణ

**రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించి దాన్యం కొనుగోలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ వడ్ల సేకరణ కోసం మొత్తం 242 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ నెల 28-5-2025 వరకు జిల్లాలోని 37,223 మంది రైతుల నుంచి రూ.578 కోట్ల విలువైన 2,49, 372మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేశామని అన్నారు. వీటిలో 2,16,258 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్లైన్ చేశామని, 34,479 మంది రైతుల ఖాతాలో 447 కోట్ల రూపాయలు జమ అయ్యాయని అన్నారు. మిగతా రైతుల బ్యాంకు ఖాతాలో త్వరలో డబ్బులు జమ కానున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణ తుది దశకు వచ్చిందని జిల్లాలోని 133 కొనుగోలు కేంద్రాలను మూసి వేసినామని%అ%చివరి గింజ వరకు దాన్యం సేకరిస్తామని రైతులెవరూ ఆందోళన చెందవద్దని



తడిసిన ధాన్యం సైతం సేకరిస్తామని స్పష్టం చేశారు.

గత మూడు రబీ సీజన్ లలో ధాన్యం సేకరణ వివరాలు..

రబీ సీజన్ (2022- 2023) 28-05%-%2023 రోజు వరకు జిల్లాలో 1,64,044 మెట్రిక్ టన్నుల ధాన్యం..

రబీ సీజన్ (2023- 2024) 28-05-2024 రోజు వరకు 2,49,514 మెట్రిక్ టన్నుల ధాన్యం

ఈ రబీ సీజన్ (2024- 2025) 28- 05-2025 ఈ రోజు వరకు 2,49,372 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు వెల్లడించారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడి నియామకం



**నియామక పత్రం అందజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు**

నీలగిరి వార్త,హుజూర్ నగర్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడిగా కడియాల అశోకు ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు బుధవారం పట్టణంలోని బీసీ భవన్‌లోనియామకపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ధూళిపాళ శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలు ఐక్యతతో ముందు కొనసాగాలని, 52 శాతం ఉన్న బీసీ లకు రాష్ట్రంలో,దేశంలో దక్కవలసిన వాటా అందటం లేదని, న్యాయంగా రావాల్సిన వాట కోసం బీసీలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీ లకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో బిసి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు ధూళిపాళ శ్రీనివాసరావు.మున్సిపాలిటీ లోని 28వ,వార్డులలో వార్డు కమిటీలు పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,మండల అధ్యక్షుడు గడ్డం అంజి యాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు,పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహా చారి, గోపాలపురం గ్రామ అధ్యక్షుడు కాలువ వెంకటేశ్వర్లు,హుజూర్ నగర్ వార్డు ఇన్చార్జిలు యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్ ,కొత్తూరి బ్రహ్మాచారి, కోలపాటి వెంకటేశ్వర్లు, కర్నే కృష్ణ, అన్నదానం గోపి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన మండల యూత్ కాంగ్రెస్



రాజంపేట (బిక్కనూర్) మే 28 (నీలగిరి వార్త)

బిక్కనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువా కప్పి, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల విజయాల కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల త్యాగాలను గుర్తిస్తూ వెంకటేష్ అభినందనలు తెలిపారు. యువత విద్యతోనే ముందుకు సాగాలని, ప్రగతి సాధించాలన్నదే తమ ఆశయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు




నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి :-

బాన్సువాడ నియోజికవర్గం విస్తృత స్థాయి సమావేశం శ్రీనివాస గార్డెన్ లో పాల్గొన్న కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి గారు తెలంగాణ ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు , డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఆబ్జర్వర్స్ బాస వేణుగోపాల్ యాదవ్ , నాగుల సత్య నారాయణ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసధన్ రెడ్డి , మైనార్టీసెల్‌చైర్మన్ ఖలేక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మాజీ జెడ్పీటీసీ లు మాజీ ఎంపిపి లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వొద్దినేని హరి చరణ్ రావు తండ్రి వొద్దినేని సురేందర్ రావు ఇటీవల అనారోగ్యం తో మృతి చెం దగా వారి కుటుంబ సభ్యు లను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డీ సీనియర్ నాయకులు రత్నకర్ రావు రాజేశ్వర్ రెడ్డి అజిత్ రావు మకిలి దాసు నెల్లుట్ల ప్రభాకర్ రవీందర్ సురేష్ వెంకటేష్ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి

మద్దిరాల నీలగిరి వార్త మే 29



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికులు మృతి మండలలోని పొలుమల్ల గ్రామానికి చెందిన తునికి వెంకన్న తండ్రి (లేటు)గోపయ్య వయస్సు ( 55 ) సంవత్సరాలు కులం గౌడ్ రోజు మాదిరిగానే బుధవారం కూడా ఉదయం అందాల 9:10 నిలకు పొలుమల్ల గ్రామ శివారులో ఎలిపెద్ది వెకటరెడ్డి భూమిలో గల తాటి చెట్టు ఎక్కి తాటి కళ్ళు గీస్తుండగా ప్రమాద వశాత్తు మోకు జారీ తాటి చెట్టు మీది నుండి కింద పడగా కుడి కాలు నడుములకు మరియు పక్కటెముకలకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే చని పోయినాడు మృతునికి ఒక కుమారుడు ఒక కూతురు సంతానం కలరు మృతి ని బార్య తునికి లక్ష్మమ్మ ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి పోస్టార్టం పూర్తిచేసి మృతదేహంను అతని బందువులకు అప్పగించనైనది స్థానిక ఎస్సై వీరన్న తెలిపారు.

## దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో 10 వాహనాలు వేలంపాట

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ లో సీజ్ చేసిన వాహనాల మొత్తం వేలం పాట 1,59,000 అప్సెట్ ధర 1,42,000 జీఎస్టీ మొత్తం 28,620 లకు గాను దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నల్గొండ వారి సారథ్యంలో నిర్వహించిన వేలంపాటలో దక్కిన మొత్తం వివరాలను దేవరకొండ ఎక్సైజ్ హెచ్ ఎస్ ఓ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. డిప్యూటీ కమిషనర్ నల్గొండ సూచన మేరకు బుధవారం 360 కిలోల నల్ల బెల్లం 15 కిలోల పట్టిక 20026.56 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసినట్లు అని తెలిపారు.

# వేములపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం... కొండ్రపోల్ యువకుడు మృతి





నీలగిరి వార్త/ మే 28/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో నార్కెట్పల్లి అద్దంకి రహదారిపై రోడ్డు ప్రమాదంలో కారు డివైడర్ కు ఢీకొని యువకుడు మృతి చెందాడు. వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వేములపల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో చిత్రఫరక బ్రిడ్జి వద్ద నెంబర్ ఏపీ 28 డి ఎ 3333 గల కారుడివైడర్ కు ఢీకొని అందులోని యువకుడు అక్కడకక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన నామిరెడ్డి అరవింద్ రెడ్డి/తండ్రి పుల్లారెడ్డి గా గుర్తించారు.మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. ఎస్సై డి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ఇనుగుర్తి మండల అభివృద్ధికి 1 కోటి 25 లక్షలు మంజూరు చేసిన ఎంపీ వద్దిరాజ్ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మండల అభివృద్ధి ధ్యేయంగా పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటున్న వద్దిరాజు సోదరులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర తన స్వగ్రామమైన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి కోటి 25 లక్షల రూపాయలను మంజూరు చేశారు. నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను ఎంపీ రవిచంద్ర తన సహోదరుడు వద్దిరాజు కిషన్ ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రకటించడం జరిగింది. ఇనుగుర్తికి 20 లక్షల రూపాయలు, చిన్ననాగారంకు 20 లక్షల,కోమటిపల్లి కి 25 లక్షలు, తారా సింగ్ తండాకి 20 లక్షలు,చిన్న ముప్పారం, మీట్యా తండాకు 10 లక్షలు, పెద్ద తండా కు 5 లక్షలు, లక్ష్మీపురానికి ఐదు లక్షలు, పాత తండాకి ఐదు లక్షలు, రూపాయలు తన యొక్క ఎంపీ నిధులని మంజూరు చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర .. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిలో తన వంతు భాగంగా తన పుట్టిన ఊరు అయినటువంటి ఇనుగుర్తి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలు కూడా అభివృద్ధిలో ముందడుగు వేయాలని సంకల్పంతో ఈ నిధులు విడుదల చేయడం ఈ నిధుల విడుదలకు కృషి చేసినటువంటి మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత.



స్థానిక ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లకి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు స్థానిక బిఆర్ఎస్ నాయకులు.. ఈ కార్యక్రమంలో పి ఎస్సి ఎస్ దీకొండ వెంకన్న, బొమ్మెర రామ్మూర్తి, గుండా వెంకన్న, కీసరబోయిన విజయ్ యాదవ్, నీలం నాగయ్య నారాయణరెడ్డి, రాజు నాయక్,నరేష్ నాయక్, బేధమల్లు చంద్రయ్య, మహేష్,పింగిలి శ్రీనివాస్, పప్పుల వెంకన్న, మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తేకఠిన చర్యలు తప్పవు ఏవో బి. శివ



నాంపల్లి నీలగిరి వార్త మే 28:

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి బండారు. శివ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన విత్తనాలకు ఎరువులు పురుగుల మందులకు రసీదు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అందించే రైతుకార్డుల కొరకు మండలంలోని వివిధ గ్రామాల్లోరైతు వేదికలవద్దకి వెళ్లి ఏఈఓ కు దరఖాస్తు చేసుకోవాలని. పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు నెంబర్ కి ఫోన్ నెంబరు లింకు ఉన్న ఫోను వెంట తెచ్చుకోవాలనిఆయన అన్నారు.

# మీసేవా కేంద్రాలు అధిక రుసుములు వసూలు చేయకూడదు

## జిల్లా మేనేజర్ రాజ్ కుమార్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ , ఖిలా వరంగల్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యకలాపాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలుపారదర్శకంగా పని చేయాలని, మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్టను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేయాలి

## మర్రెడ్డి వెంకటరెడ్డి ఎంసిపిఐ పొలిట్ బ్యూరో సభ్యులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎంసిపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 26,27 ,28 తేదీలలో సాయి కన్వెన్షన్ హాల్ వరంగల్లో నిర్వహించబడినాయి. మూడవ రోజు అయిన ఈ రోజున మహాసభల ముగింపు సందర్భముగా ముఖ్యఅతిథిగా హాజరైన మర్రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలపై రాజ్య హింసను కొనసాగిస్తూ నక్సలైట్ల ఏరివేతను చేపట్టినామని చెబుతూ భారత పౌరులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపి కనీసం ఆ శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఎంసిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలు తీవ్రంగా ఖండిస్తూ తీర్మానించినాయి. తక్షణమే ఆపరేషన్ విరమించుకొని శాంతి చర్చలను జరిపి భారత పౌరుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేసినాయి. కేంద్ర ప్రభుత్వం ఇదంత అడవిలో ఉన్న ఖనిజ సంపదకు కార్పొరేట్ కంపెనీలు దోచుకునేందుకు ఆదివాసులు అడ్డుగా ఉన్నారని కుట్రతో చేస్తున్న ఆపరేషన్ అని మహాసభ ఆందోళన వ్యక్తం చేసినది. అదేవిధంగా కాశ్మీర్లో టెర్రరిస్టులు టూరిస్టులను కాల్చి చంపిన ఘటనను తీవ్రంగా ఖండించిన మహాసభ టెర్రరిస్టుల పేరుతో పాకిస్తాన్ పై ప్రకటించిన యుద్ధాన్ని ప్రజలలో దేశభక్తి అనే భావనను నెలకొల్పుతూ తమ అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకు బిజెపి ప్రభుత్వం ట్రంప్ చేతిలో కీలుబొమ్మలా వ్యవహరించిందనడానికి నిదర్శనంగా చూడవచ్చని మహాసభ అభిప్రాయపడింది. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ముఖ్యంగా రైతాంగానికి హామీ ఇచ్చిన పంటల కు గిట్టుబాటు ధరల చెల్లింపు చట్టం చేసి అమలు చేయడానికి పూనుకోవాలని ప్రతినిధులు డిమాండ్ చేసినారు బిజెపి ఇచ్చిన వాగ్దానం మేరకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు మాట దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయని మహాసభ ఆందోళన వ్యక్తం చేసింది




ఇప్పటికైనా ప్రభుత్వ రంగ పరిశ్రమలను రక్షించి యువతకు హామీ ఇచ్చిన మేరకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని మహాసభ తీర్మానించింది మరొక పక్కన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోవడం ఎకరాకు 15000 రూపాయల పంట పెట్టుబడి సహాయం పూర్తి స్థాయిలో అందియకపోవడం రాష్ట్ర స్థాయిలో రైతుల పంటల మద్దతు ధర చెల్లించడం ధరల స్థిరీకరణ నిధి 5000 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయకపోవడం తెలంగాణ రైతాంగాన్ని తెలంగాణ సమాజాన్ని నిరుత్సాహానికి గురి చేస్తున్నది ఈ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజల కు రోజు రోజుకు విశ్వాసం సన్నగిల్లుతున్నది అనడానికి పంచాయతీ ఎన్నికలకు భయపడుతున్న ప్రభుత్వ విధానమే ఇందుకు నిదర్శనంగా చూడవచ్చు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది మహాసభలో ప్రజానాట్యమండలి కళాకారులు సంపత్ బృందం వారు ఆలపించిన గీతాలతో మహాసభ లో పాల్గొన్న ప్రతినిధులు అలరించినారు. అమరులకు జేజేలు పలికినారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ కేంద్ర నాయకులు మోర్తాల చందర్ రావు నర్ల చంద్రశేఖర్ పానుగంటి నరసయ్య మాదం తిరుపతి మాడిశెట్టి అరుణ్ కుమార్ తాటి కొండ రవి మాలోత్ రాజేష్ నాయక్ సంద గణేష్ భాషిపాక రమేష్ బల్బుకూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్స్ ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన సదయ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ నూతన ఏసిపిగా నియమించబడిన సదయ్య బుధవారం క్రైమ్ ఏసీపీ గా బాధ్యతలు చేపట్టారు. సిఐడి విభాగంలో పనిచేస్తూ బదిలీపై వచ్చిన సదయ్య గతంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించారు.

# కాంగ్రెస్‌లో రాములమ్మ. ఉండగా.. కవితమ్మ దండగ

## కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



పార్టీ ఫిరాయింపులు పదవులు రానివారు ఏ పార్టీలైన వెళ్లొచ్చు పార్టీ పదవులు అనుభవించి పార్టీలు మారే హక్కు లేదు అటువంటి వారికి ఏ పార్టీలో కూడా జాయిన్ చేసుకోవద్దు సొంతగా పార్టీలకు సేవ చేసి కష్టపడిన వారు ఎటువంటి నామినేట్ పదవులు రాని వారు ఆ పార్టీలో నష్టపోయి వారు పార్టీలు మారితే తప్పులేదు.కవిత ను కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించవద్దు కవిత వాళ్ళ కాంగ్రెస్ పార్టీకి నష్టం అవుతుంది ఎమ్మెల్సీ విజయశాంతి ఉండగా మనకు మహిళా నాయకురాలు అవసరం లేదు ఒక స్టారు ప్రచార కార్యదర్శి అధ్యక్షురాలు కాంగ్రెస్ బలో విధం అవుతుంది అన్నారు లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లిన కవితను సొంత పార్టీ నుండి తండ్రి అన్నలు పక్కన పెట్టారని అటువంటి కవిత కాంగ్రెస్ పార్టీకి అవసరమా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడికి. మహేష్ కుమార్ గౌడ్ నీ వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కోరారు.

# యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ శాంక్షన్

## ఉత్తరువులు జారీ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం: పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్.



ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో గొప్ప అడుగు పడింది. ప్రజల ఆవశ్యకతలను ముందుంచుకొని, విద్యారంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్న మన ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ కృషి ప్రయత్నాల ఫలితంగా. రూ.200 కోట్ల నిధులతో "యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్"ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లారెడ్డికి శాంక్షన్ చేసింది. ఇప్పటికే ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ స్కూల్ ద్వారా పేద కుటుంబాల్లోని విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్య అందుబాటులోకి రానుంది.ఇది మాత్రమే కాకుండా రూ.70 కోట్లతో "అడ్వాన్స్డ్ టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)" కూడా మన నియోజకవర్గంలో ఏర్పాటవుతోంది. అని మత్తమాల ప్రశాంత్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

# వేగవంతంగా డీసిల్టేషన్ ప్రక్రియ పూర్తి చేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి.

## పోతన రోడ్ లో నిర్మాణ పనుల మట్టి కుప్పలను వెంటనే తొలగించాలని ఆదేశం.

## 28,29 డివిజన్ లలో క్షేత్ర స్థాయి లో పరిశీలన లు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వేగవంతంగా డీసిల్టేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని పోతన రోడ్‌తో పాటు 28 వ డివిజన్ లోని సుశీల్ థియేటర్ గౌడ రెస్టారెంట్ బట్టల బజార్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వెంకటేశ్వర స్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో ఇంజనీరింగ్ శానిటేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోతన నగర్ ప్రాంతంలో నిర్మాణ పనులను చేపట్టి మట్టికుప్పలను అలాగే వదిలి వేయడం వల్ల భారీ వర్షాలు కురిసే క్రమంలో లోతట్టు ప్రాంతాలు మునిగే అవకాశం ఉన్నందున అట్టి కుప్పలను వెంటనే తొలగించేలా చూడాలని భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చారి చేసిన నేపథ్యంలో శానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానిం



గ్ డి ఆర్ ఎఫ్ విభాగాలు సమన్వయం తో పని.చేసి ముంపు నివారణను ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని దుకాణదారులు డ్రైన్ లలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకుండా నియంత్రించాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రేతలకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కలిగించి ఉల్లంఘిస్తే పెనాల్టీలు విధించాలని డివిజన్‌లో ఇప్పటి కే సుమారు 80% డిసిల్టింగ్ పూర్తి అయినందున మిగితా ప్రక్రియ ను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రధాన నాలాల్లో మూడు రోజుల్లోగా పూడిక తీత పూర్తి చేయాలని ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఇందుకోసం ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ రవి కుమార్ టి పి ఎస్ లు యెర్షాద్ శ్రీకాంత్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ మొజామిల్ హబీబ్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్‌శ్యామ్‌రాజ్‌తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు అభినందనలు

## వరంగల్ తూర్పునియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి కొండ సురేఖ.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హజ్ యాత్ర చాలా పవిత్రమైనది– రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లోని హజ్ హౌస్‌లో హజ్ కమిటి చైర్మెన్ కుసురు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన హజ్ యాత్రికుల వీడ్కోలు కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అధితిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నదని, హజ్ యాత్ర చాలా పవిత్రమైనదని హజ్ యాత్రికులకు ప్రత్యేకమైన రాయితీ ప్రభుత్వం తరుపున అందిస్తున్నదని, ఇట్టి అవకాశాన్ని మైనార్టీ ప్రజలు అందరు వినియోగించుకోవాలని కోరారు.. అంతకు ముందు హజ్ యాత్రకు వెళ్లేవారిని అందరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఫురాన్ పాల్గొన్నారు.



# రైతు పంటలకు గిట్టుబాటు చెల్లింపు చట్టం చేసి అమలు చేయాలి

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం.

ఎంసిపిఐ ప్రథమ మహాసభలు26,27 28 తేదీలలో జరుగుతున్న సందర్భంగా రెండవ రోజు మోర్తాల చందర్ రావు అధ్యక్షతన జరిగిన రైతు బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు గిట్టుబాటు ధరల చెల్లింపు చట్టం చేసి అమలు చెయ్యకుండా రైతుల ఆత్మహత్యలకు కారణం ఇదంతా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలో భాగంగానే చేస్తుందనీ ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు రోజురోజుకు రైతాంగాన్ని వదిలి కూలీలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు కానీ యూరియాలు కానీ ఇతర పంట సామాగ్రిని అందించడంలో ప్రభుత్వాలు సరైన విధానం లేకుండా వ్యవహరించడం బాధాకరమన్నారు ఇప్పటివరకు ఏడు లక్షల పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వాలు పట్టనట్లు ఉండడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ల కనుకూలంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు వ్యవసాయం అనేది లాభం లేకుండా ఉండడం వలన రైతులు ప్రాణాలు కోల్పోతే పరిస్థితి ఏర్పడడం బాధాకరమన్నారు కార్పొరేట్ కంపెనీలకు ఉన్న అధికారం రైతు పండించిన పంటలకు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు గ్రామాలలో సహాయక సహకార సంఘాలు ద్వారా పంటలను పండించడం సంఘాల ద్వారానే అమ్ముకోవడం అమ్ముకోవడం లాంటి కార్యక్రమం ఉంటే బాగుంటుందని రైతులకు వివరించారు. ప్రతి గ్రామంలో సహకార సంఘాల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు పంటలపై అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది వచ్చిన ప్రభుత్వాలతో చర్చిస్తానని వారు మాట్లాడినారు అనంతరం రైతు స్వరాజ్య వేదిక




నాయకులు కంనేగంటి రవి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతులు బతుకులు మాత్రం మారడం లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవసాయ రంగానికంటూ ఒక విధానం లేకుండా ప్రవర్తిస్తున్నది.రైతుల పట్ల కరశకంగా వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు ఇప్పటివరకు పూర్తిస్థాయి రుణమాఫీ, పెట్టుబడి సహాయం అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కొద్ది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని దాన్ని గమనిస్తున్న బిజెపి సొమ్ము చేసుకొని రాజకీయాలది పొందాలనుకుంటున్నాను అదే కనుక జరిగితే తెలంగాణ ప్రజల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లే అవుతుందని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ బహిరంగ సభ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బిజెపి రైతుల పట్ల చిచ్చు పెట్టడం కోసం మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని దాని బారిన పడకుండా రైతులు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంత రైతులను చైతన్యవంతం చేసి రైతు వ్యతిరేక విధానాల పట్ల ఆందోళన కార్యక్రమాలు చేయడం కోసం అన్ని రైతు సంఘాలు ఏకం కావాలని కోరారు ఇంతటి బహిరంగ సభను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ



సందర్భంగా అభినందించారు. మరియు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ ముహూర్తల చందర్రావు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వైఎస్ఆర్ మార్కెట్ల దోపిడి నుండి రైతులను రక్షించడం కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని అన్నారు అదేవిధంగా వ్యవసాయ మార్కెట్లలో అధికారులు చట్టాలను ఉన్నది ఉన్నట్లుగా మక్కికి మక్కిగాని పకడ్బందీగా అమలు చేయకుండా చట్టాన్ని గాలి కదిలేసి సాంప్రదాయ పద్ధతిలో సాగుతున్న మార్కెట్లో అనే పేరుతో వ్యాపారుల ఇష్టారాజ్యానికి వారి దోపిడి కానుకలంగా వత్తాసు పలుకుతూ రైతులను గాలికి వదిలేసి దాని ఫలితంగా కమిషన్ ఏజెంట్లు ఇష్టంను సారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

భవిష్యత్తులో మార్కెట్లో చట్టాల సవరణకై రైతాంగ సమస్యలపై నకిలీ విత్తనాల అరికట్టడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతామని ఈ సందర్భంగా చందర్ రావు ప్రభుత్వానికి తెలిపారు.

ఈ బహిరంగ సభలో జాతీయ ఉపాధ్యక్షులు మా రెడ్డి వెంకట్ రెడ్డి నర్ల చంద్రశేఖర్ శ్రీనివాసరెడ్డి పానుగంటి నరసయ్య సింగర్ సాంబయ్య మాదం తిరుపతి తాటికొండ రవి లతోపాటు రైతు సంఘాల నాయకులు ఇతర కుల సంఘ నాయకులతో పాటు దాదాపు 1000 కి మందిపైగా రైతులు హాజరయ్యారు.

# హనుమకొండలో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

**హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని ఆర్ అండ్ బి క్వార్టర్స్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన.**

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ లో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపం లోని పాత ఆర్ అండ్ బీ క్వార్టర్స్ భవన సముదాయం ఆవరణలో ప్రతిపాదిత 33/11కె వి సబ్ స్టేషన్ ఏర్పాటుకు ఆర్ అండ్ బీ, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. స్థల విస్తీర్ణం, భవన వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, డీఈ సాంబరెడ్డి, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102 జయంతి సందర్భంగా అన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి అన్నగారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రవీందర్ గారు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని నమ్మిన సిద్ధాంతం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత 35 రూపాయల వృద్ధాప్య పెన్షన్ రెండు రూపాయలకే కిలో బియ్యం రైతన్నకు ఉచితంగా విద్యుత్తు మహిళా మణులకు ఆస్తిలో సమాన హక్కు తెలంగాణలో పోలీస్ పటేల్ పట్టు వారి వ్యవస్థ రద్దుచేసి ప్రజల వద్దకే పాలన తెచ్చిన గొప్ప నాయకుడు అన్న నందమూరి తారక రామారావు తెలుగు వాడి ఆత్మ గౌరవం కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ మైనార్టీల రాజకీయాల్లో అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో తెలుగు ప్రజల్లో చైతన్యాన్ని నింపిన నాయకుడు అన్న ఎన్టీఆర్ ఈరోజు అన్న చేసిన కార్యక్రమాలను స్మరించుకొని అన్నకి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలువేరు రవీందర్, వల్పదాసు రాజశేఖర్, శిర బోయిన రాజు, బరిగెల సుధాకర్, సింగారపు దేవేందర్, రాజు, బజ్జురి వీరేశం పోలేపాక సాయి గారు కత్తి చందర్ మారేడు పాక హరికృష్ణ పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ బంజారాహిల్స్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఐఐటీ, ఎన్ఐటి, నీట్, ఎస్ఎస్సి, ఐపీఈ, స్పోర్ట్స్ లో ఉత్తమ మార్కుల సాధించిన గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా బీసీ సంక్షేమ పొన్నం ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డి ఆతో కలిసి ఉత్తమ మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులకు లాప్టాప్స్, మరియు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు అధికారులు విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



పరకాల నీలగిరి వార్త.

బుధవారం గీసుగొండ మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ విధానంలో ఉత్పత్తి పెంచుకొని ఆదాయం పొందాలని రైతులు కాలానికి అనుగుణంగా మారాలి అని,పంట మార్పిడి తో అత్యధిక దిగుబడి వచ్చి లాభాలు ఆర్జించవచ్చు అన్నారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు.నిత్యం ఫెర్టిలైజర్ ఎరువుల పై ఆధారపడటం వల్ల భూసారం దెబ్బతిం టుందన్నారు.రైతులు శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవడం వల్ల రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు.ప్రతి మండలంలో 125 ఎకరాల భూమిలో సేంద్రియ వ్యవసాయం చేసి రైతులను చైతన్యం చేయబోతున్నామని అన్నారు. వ్యవసాయంలో నూతన సాంకేతికత ఉపయోగం పెరిగింది అని రైతులు ఆవిధంగా ఆలోచన చేయాలి అన్నారు. పాడి పరిశ్రమల అభివృద్ధికి తాను కృషి చేస్తున్నానని దాని ద్వారా ఎరువులు సేంద్రియ వ్యవసాయం లభ్యమవుతుందన్నారు.

# ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు బాధ్యతతో సేవలు అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం.**



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో బాధ్యతతో తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండ శివారులోని దుర్గభాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఏదైనా విపత్తులు, ఆపద సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా కాపాడేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, మత్స్య, అగ్నిమాపక శాఖలను భాగస్వామ్యం చేస్తూ ఆ శాఖ ల అధికారులు సీపీఆర్ చేయడం, అగ్ని ప్రమాదాల నుండి కాపాడడం, వరదలు సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ చేస్తారనే వివరాలను తెలియజేస్తారని అన్నారు.
వాలంటీర్లు తమ చుట్టుపక్కల సంభవించే విపత్తులు, అగ్ని ప్రమాదాల సమాచారం అధికారులకు అందజేయాలన్నారు. తమ చుట్టుపక్కల సంభవించే విపత్తుల భారీ నుండి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, ఇతర ఆపద సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా కాపాడేందుకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు ప్రకృతి విపత్తు, ఆపద సమయాలలో ఏవిధంగా కాపాడవచ్చనే వివరాలను శిక్షణలో తెలియజేయనున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మెప్మా కోర్డినేటర్ రజిత రాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ, తదితరులతో పాటు ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ధరల నియంత్రణ కమిటీ పాత్ర కీలకం

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ధరల నియంత్రణ కమిటీ పాత్ర కీలకంఅనిబల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు.బుధవారం ప్రైస్ కంట్రోల్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థికసహాయాన్ని అందించడం తో పాటు ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే ఇసుక తో పాటు ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే సంబంధిత మెటీరియల్ ను నిర్ణీత ధరకు లబ్ధిదారులకు అందించడానికి బల్దియా పరిధిలోని వర్ధన్నపేట వరంగల్ ఖిలా వరంగల్ గీసుకొండ మండలాలకు సంబంధించిన తాపీ మేస్త్రి అసోసియేషన్, మెటీరియల్ విక్రయదారుల యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరిపి స్థిరమైన ధరకే లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి మెటీరియల్ అందించేలా చూడాలని కమిషనర్ సభ్యు లకు సూచించారు.ఈ కార్యక్రమంలో లేబర్ అధికారి నాయబ్ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో స్థానం కాదు, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్



ఇల్లందు నీలగిరి వార్తా ప్రతినిధి:

చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని తెదేపా ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ అన్నారు. నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేద ప్రజలకు కూడు,గూడు,గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించారన్నారు. ఒక అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి, మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన, పేదలకు పక్క ఇళ్ల నిర్మాణం, రూ.2కి కిలో బియ్యం అందించి తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచి మరణం లేని జననంను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలముల బాలకృష్ణ , దేశావత్ శ్రీహరి, శ్యామ్ తివారి, అయ్యోరి నాగరాజు, కారు నరసన్న, సాల్మన్ రాజ్, దగ్గుల లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావంతోనే బడుగుల అభివృద్ధి

**14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్.**

**ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బడుగు బలహీనవర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందారని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాషికంటి రమేష్ అన్నారు. బుధవారం ఎన్టీ రామారావు 102వ జయంతి సందర్భంగా 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు, గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాషికంటి రమేష్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు తన జీవితకాలమంతా పేద ప్రజల కోసమే పనిచేశారని అన్నారు. ఎన్టీ రామారావు ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముంద్రాతి శరత్, లాసాని నరసింగరావు పాశికంటి మహేష్ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి ప్రతినిధులు పిట్ట నగేష్, కర్రు రాజేందర్, బోల్లం రవి, ల్యాగల బిక్షపతి, పల్లెపాటి రమేష్ రెడ్డి, బొల్లం నరేష్, పిట్ట సుధీర్, కలకోట వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కోల్ మైన్ ఉపరితల గనికి అనుమతులు మంజూరు

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని నూతన జేకే కోల్ మైన్ కి సంబంధించిన పర్యావరణ అనుమతులకి సంబంధించిన కేంద్ర పర్యావరణ శాఖ, అటవీ శాఖ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మంజూరు చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గని ఏర్పాటుకు ఉన్న అన్ని అడ్డంకులు తొలగినట్టేనని త్వరగతిన తదుపరి కార్యాచరణ రూపొందించి తగు చర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి అయ్యేలా చేస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నూతన జెకె కోల్ మైన్ ఉపరితల గనికి కేటాయించిన 1.9 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధికమించడానికి సన్నాహాలు రూపొందిస్తున్నామన్నారు.ఖ

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను మరమ్మతులు చేయించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధి లోని దేవన్నపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాంశాల ముందు మిషన్ భగీరథ పైపులేన్ లీకేజై నీరు వృధా పోతుందని స్థానికులు డయల్ యువర్ ఎమ్మెల్యే 809 6107107 కి ఫోన్ చేసి సమాచారం అందజేయగానే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని గంటల వ్యవధి లోనే పైప్ లైన్ మరమ్మతులు చేయించి నీరు వృధా కాకుండా చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ విషయం స్థానికులు సమాచారం తెలియజేయగానే వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన దేవన్నపేట కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్‌కు పటిష్ట కార్యాచరణ అమలు

**డిప్యూటీ సింఎం మల్లు భట్టి విక్రమార్క.**

**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ.**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ.**

**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి పాల్గొని, రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు.




యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు.



ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ రామీరెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి సురేష్, ఎల్ డి ఎం రాజు జిల్లా బి సి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్లు పుష్ప, రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.